



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 23 జూలై 2026





# అడిగేది ఎవర్రా.. అంతా నా ఇష్టం

- అడిగేది ఎవర్రా.. అంతామా ఇష్టం
- పార్టీ కష్టం మాదన్నది, లాభం మాడారెడ్డిది
- మండల వ్యాప్తంగా సామాజిక వర్గమే ఎక్కువ
- అయినా మండల స్థాయి పార్టీలో ఆ ముగ్గురి రెడ్లకే ప్రాధాన్యత

కూడేరు, జులై 22 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మరి లేనప్పుడు పార్టీనే నమ్ముకోని పని చేసిన కురుబ,బోయ సామాజిక వర్గం అధికంగా ఉన్నప్పటికీ మండల స్థాయి లో కాఫీ, మాడా రెడ్ల లాంటి పెత్తనం వల్ల బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత లేకుండా విమర్శలు వెళ్లవెత్తుతున్నాయి. అయితే పార్టీలో ఆ మండల స్థాయి రెడ్ల అవినీతి అక్రమాలను పోగు చేసుకునేందుకే పార్టీలో బీసీలకు పూర్తి అన్యాయం జరుగుతుందని దాంతో పార్టీని నమ్ముకున్న వారికి ఏవైనా జరిగిన యదార్థ సంఘటనలు ప్రజలకు జరిగే అన్యాయాలు ఆకృత్యాలు ఎవరికి చెప్పుకోవాలో మండలంలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. విత్తనం నాటిందొకరు ఫలితాన్ని మరొకటిది ఫలితం అనుభవించు వాడొకడు అని పెద్దలు చెబుతారు. అయితే విత్తనం నాటిన వారి కొడుకో, మనవడో ఫలితం అనుభవించడం బాగుంటుంది. కానీ ఎవడో సంబంధం లేని వాడు ఆ ఫలము తింటే విత్తనం నాటిన వాడి కష్టానికి... అర్థం, పరమార్థం ఉండదు కదా? అచ్చం అలానే కూడేరు మండలంలో వైసిపి పార్టీ పరిస్థితి తయారయింది. వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి విత్తనం నాటి నీళ్లు పోసి ఫలము పండించిన ఆయనే..బీసీ మాస్ లీడర్ మాదన్న అయితే ఫలము పక్వానికి రాగానే దాన్ని అగ్రకులాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గం నేతలు పీక్కు తింటున్నారని ఎవరిని అడిగినా చెప్తారు. ఒకప్పటి కలుపు మొక్కలైన ఇవన్నీ మాదన్న నాటిన మొక్కలే అయినప్పటికీ మహా వృక్షాన్నే పెకలించే విధంగా తయారయ్యారు. ఈ కలుపు మొక్కలను ఆనాడే పీకేద్దాం అని మాదన్న చెబితే పార్టీ అధిష్టానం...ఆ మాటలను పట్టించుకోకుండా, వయ్యారిభామ లాంటి మాడారెడ్డిని ప్రోత్సహించారు. ఫలితంగా ఫలము తినాల్సిన బీసీ వర్గాలుకు కనీసం...టెంక.. కూడా చక్కక లబోదిబో మంటున్నారు.గ్రామ స్థాయి నేతలకు మొండి చేయి..

1.ఎంపీటీసీలుకు అభివృద్ధికి అవకాశం లేక

మండలంలో ప్రస్తుతం 11 ఎంపీటీసీలు ఉండగా అందరూ వైసిపి పార్టీ వాళ్లే ....14 మంది సర్పంచులు ఉండగా ఏకంగా 12 మంది వైసీపీ పార్టీ వారే. అయితే ఈ 25 మంది ఎన్నికల క్షేత్రంలో గెలిచి వచ్చినప్పటికీ గెలవడానికి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వ గ్రాంటు ఒక రూపాయి కూడా తిన్న పాపాన పోలేదు.అంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాడా రెడ్డి గుట్కాయస్వాహా చేశాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

2.తెదేపాతో జతకట్టి

కూడేరులో మండల పదవి అలంకరించిన వెంటనే మాడా రెడ్డి టిడిపి మండల స్థాయి నాయకుడితో జతకట్టాడన్నా విమర్శలు బలంగా వినపడుతున్నాయి. దాంతో నీకింత నాకింత అంటూ వాటాలు వేసుకుని పరస్పరం లాభం పొందేలా రాజకీయ వ్యభిచారానికి తెర లేపారన్న విమర్శలు లేకపోలేదు.

3.కమిషన్ల కోసమే వీడని అపరిచితుల జత

కరుట్లపల్లి రోడ్డుకు ఇరుపక్కల చెట్లు పీకడానికి, గుంతలు మట్టితో పూడ్చడానికి లక్షలాది రూపాయలు బిల్లు చేసుకొని చెరో నాలుగు లక్షల రూపాయలు జేబులో వేసుకున్నారు.స్టేట్ బ్యాంక్ వద్ద రోడ్డుకు అడ్డంగా ప్రవహిస్తున్న మురికినీరు పక్కకు మళ్ళించడానికి సుమారు 45 లక్షలు నిధులు కాజేశారు. ఉపాధి హామీ నిధులు అయితే చెప్పేకే లేదు. దొంగ బిల్లులతో నీకింత నాకింత అంటూ పంచుకు తిన్నారు. సిసి రోడ్లు, తాగునీటి పథకాలకు పైప్లైన్లు,బోర్లు, ఆఫీస్ మరమ్మత్తులు పేరిట చేయని పనులకు కూడా బిల్లులు (ఆధారాలతో సహా) దండుకున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఒక మాడాది ఒక చరిత్ర అని చెప్పొచ్చు. కానీ జరుగుతున్న దారుణాలు ప్రజలకు తెలియపరచాలనే ఉద్దేశంతో వరుస కథనాలు రాయాలని పాఠకులకు ముందుకు తెచ్చాం.(మరింత సమాచారం రేపటి కథనంలో ముందుకు

## శ్రీ సత్య సాయి జిల్లాలో 125 మంది జర్నలిస్టులకు రెండవ విడతగా అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

పుట్టపర్తి, జులై 22 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హులైన 125 మంది జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందని డిఆర్ఓ కొండయ్య తెలిపారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్ఓ కొండయ్య అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మొదటి సమావేశంలో 125 కి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి మూడవ సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రస్తుతం 2026 - 27 సంవత్సరానికి మంజూరు కాబడిన సదరు దరఖాస్తులను డియంఎసి సభ్యులు సమన్వయ సహకారాలతో అక్రిడేషన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని డిఆర్ఓ సూచించారు. ముఖ్యంగా పాత్రికేయులు సమాజానికి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువుగా తీసుకెళ్లే విధంగా సమాచార శాఖతో పాటు పాత్రికేయులు కృషి చేయాలన్నారు.జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రజలు పాత్రికేయులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉ



ందన్నారు. పాత్రికేయ రంగం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి టి. భరత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ ఏఈఐఈ రామాంజనేయులు , ఏపీఎస్ఆర్టీసీ నుండి ఉషారాణి, భాస్కర్ డిఎమ్ఎహెచ్ఓ నుండి డాక్టర్ సునీల్ సాగర్, జిల్లా అక్రిడిడేషన్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు పుల్లయ్య, చక్రపాణి, కెవి సుబ్బయ్య,శంకరప్ప, శివకుమార్ ,గోవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణ, వెంకటరమణప్ప, శివప్ప,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి జిల్లాలో పోటీ పరీక్షల అభ్యర్థులకు ఏఐ వర్క్‌షాప్





కదిరి, జులై 22 (అనంత ప్రభ)

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారి ప్రత్యేక చొరవతో శ్రీ సత్యసాయి జిల్లాలో తొలిసారిగా పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం "పోటీ పరీక్షల సన్నాహకంలో ఏఐ సాధనాల వినియోగం" అనే అంశంపై ఒక ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు.

కదిరిలోని వివేకానంద స్టడీ సర్కిల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పోలీస్ కానిస్టేబుల్ మరియు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేక జిల్లాలోని ఏ ఒక్క అభ్యర్థి వెనుకబడకూడదనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, మీడియాఫాక్స్ అకాడమీ భాగస్వామ్యంతో ఈ శిక్షణను అందుబాటులోకి తెచ్చింది.

అభ్యర్థులు తమ సబ్జెక్ట్ కాన్సెప్ట్‌లను సులభంగా అర్థం చేసుకోవడానికి, స్టడీ మెటీరియల్ నిర్వహణ, మరియు చాట్స్, ఐడియా పాడ్‌కాస్ట్స్, ప్రెజెంటేషన్లు, మైండ్ మ్యాప్స్, ఫ్లాష్ కార్డ్‌లు తయారు చేసుకోవడానికి ఉచిత ఌ× సాధనాలను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా వివరించారు.అభ్యర్థులు తమ స్వహస్తాలతో రాసిన నోట్స్ లేదా నమూనా సమాధానాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా స్కాన్ చేసి, ఏఐ ద్వారా తక్షణ మార్గదర్శకత్వం పొందే విధానాన్ని ప్రదర్శించారు. అంతర్జాతీయ డెవలపర్ కాన్ఫరెన్స్‌లలో చోటు దక్కించుకున్న నయోనిక సురవరం ఈ శిక్షణలో పాల్గొని, ఏఐ ని బాధ్యతాయుతంగా, సృజనాత్మకంగా ఉపయోగించి సమయాన్ని ఎలా ఆదా చేసుకోవాలో వివరించారు.

అత్యంత విలువైన ఏఐ టెక్నాలజీపై ఉచితంగా అవగాహన కల్పించి తమకు ఎంతో ఉపయోగపడే మార్గదర్శకత్వం అందించినందుకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారికి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎం పి ఇ ఓ ల న్యాయమైన డిమాండ్లకు జిల్లా రైతు సంఘం సంపూర్ణ మద్దతు

పుట్టపర్తి, జులై 22 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కృష్ణయ్య గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఎం పి ఇ ఓల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గత 12 సంవత్సరాలుగా రైతులకు, వ్యవసాయ శాఖకు అంకితభావంతో సేవలందిస్తున్న ఎం పి ఇ ఓలకు ఉద్యోగ భద్రత కల్పించడం, గౌరవ వేతనాన్ని పెంచడం, సకాలంలో జీతాలు చెల్లించడం, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే అమలు చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు.

ఈ సందర్భంగా ఎం పి ఇ ఓలు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు సమర్థవంతంగా చేరవేస్తూ వ్యవసాయ శాఖకు కీలక సేవలందిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ గౌరవ వేతనం, నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం, సేవలకు తగిన గుర్తింపు లేకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను సానుభూతితో



పరిశీలించి, వెంటనే చర్చలు జరిపి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కాటమయ్య, లింగన్న, గోవిందరెడ్డి, చెన్నారెడ్డి, చంద్రశేఖర్, నరసారాయుడు, గోవింద్‌రెడ్డి పాల్గొని ఎం పి ఇ ఓల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. అలాగే జాఫర్ వలి, రవికుమార్, రాజేష్ బాబు, భవ్య, మీనా, నాగరాజు, రామ్మోహన్ రెడ్డి, అనిత, గంగరాజు, నగేష్, చిన్న నాయక్ తదితర ఎం పి ఇ ఓలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

యాడికి, జులై 23 (అనంత ప్రభ)

ప్రజాస్వామ్యము గురించి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని యాడికి మండల టీడీపీ నాయకులు విమర్శించారు.యాడికి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య విలువలను కాలరాసి, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీ పాలనను తిరస్కరిస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఫలించవని



పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, మండల కన్వీనర్ దడియాల ఆది, విశ్వనాథ్, నరసింహ చౌదరి, వెలిగండ్ల ఆదినారాయణ, రూపునేని రాజశేఖర్, మాయకుంట్ల నారాయణస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు